# ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా



పాపన్నపేటలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళలు



పాపన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, నవంబర్ 25: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలు మళ్లీ షురూ అవుతాయని మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి పాపన్నపేట మండలంలోని పాపన్నపేట, నామాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరవై ఏండ్ల పాలనలో చెయ్యని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది ఏండ్లలో చేశారన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తూ నిరంతరాయంగా 24 గంటల కరెంటును ఇస్తున్నదన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. మెదక్ నుంచి గెలిచిన మైనంపల్లి హన్మంతరావు మెదక్‌కు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 13 ఏండ్ల పాటు మెదక్ నియోజకవర్గాన్ని ఎందుకు పట్టించుకోలేదన్నారు. నా బలం... బలగం ప్రజలని, మళ్లీ అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. నిబంధనలు సులభతరం చేసి భూహక్కులు కల్పిస్తామన్నారు. పోడు భూములకు సైతం హక్కులు కల్పించామన్నారు. కాంగ్రెస్ వారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా గెలవలేరన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికీ కుర్చీల కొట్లాట ఉంటుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే నట్టేట మునుగుతామన్నారు. ఆడబిడ్డగా తనను ఆదరించాలని, మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గురుమూర్తి గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గడీల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు, సర్పంచ్‌లు లింగారెడ్డి, విజయ తిరుపతి రెడ్డి, కిష్టయ్య, నవీన్, బుజ్జమ్మ ఆశయ్య, కవిత, రవీందర్, ప్రమీల గోపాల్ రెడ్డి, స్రవంతి శ్రీనివాస్, పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు భూమాగౌడ్, మహేందర్ గౌడ్, బాబాగౌడ్, సుభాష్ గౌడ్, సుంకరి కృష్ణ, ఇమానియల్ తదితరులు పాల్గొన్నారు.



హవేళీఘనపూర్ మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారం



నర్సాపూర్‌లో హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రామ్‌రెడ్డి

# నేడు మంత్రి కేటీఆర్ రాక

◆ హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన నియోజకవర్గ ఇన్‌చార్జి

నర్సాపూర్, నవంబర్ 25: బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తరుపున ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ, బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు నేడు నర్సాపూర్ పట్టణానికి రానున్నారు. నర్సాపూర్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో పాల్గొని బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఈ రోడ్‌షో కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కోరారు. రోడ్ షోకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రామ్‌రెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఆయనతోపాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అశోక్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, నాయకులు గాలి అనిల్‌కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే సుస్థిర పాలన



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, నవంబర్ 25: బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమవుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేట పట్టణంతోపాటు మండలంలోని మల్కాపురం, గొట్టిముక్కుల, బద్దారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల సేవకు తోడ్పడేందుకు సహకరిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల వెంట తాను శ్రామికుడిలా ఉంటానన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ పాటుపడుతానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతుల కోసం ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతుబీమా పథకాలు తీసుకొచ్చారన్నారు. దీంతో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే 100 శాతం సాగు పెరిగి, రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అందుతుందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయని, పార్టీలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. మన పక్క రాష్ట్రం కర్ణాటకలో ప్రజలకు మోసం చేసి ఇటీవలే గెలుపొంది, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అప్పుడే కరెంటు కష్టాలు మొదలయ్యాయన్నారు. ఈ విషయాన్ని సరిహద్దు ప్రాంతంలో ఉన్న బంధువుల్లో ఎవరిని అడిగినా కాంగ్రెస్ గురించి చెబుతారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కష్టాలు తప్పలేవని, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నదన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి కృషి

మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మహబూబ్ సుబానీ బిల్లా దర్గా వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. షాదీఖానాలో ఏర్పాటు చేసిన మైనార్టీల సమావేశంలో మాట్లాడారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ మైనార్టీలకు ఏమీ చేయలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం షాదీ ముబారక్‌తో పాటు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు.

### బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి: మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి

ఖేడ్ నియోజకవర్గ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆరెపల్లి, దానంపల్లిలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు యాదుల్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాశ్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి ఓటు హక్కు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మాట్లాడుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

మెదక్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని ఉద్యోగులందరూ విధిగా పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవాలని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో కర్మ చారి కళ్యాణ్ మిషన్ పేరుతో నిర్వహించిన ఉద్యోగుల ఓటు హక్కుపై అవగాహన సంక్షేమ సదస్సులో కలెక్టర్ మాట్లాడారు. ఫాం 12 అప్లై చేసి పోస్టల్ బ్యాలెట్లు రానివారు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల్లో విధులు నిర్వర్తించే చోటనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, బహిరంగ ప్రదేశాల్లో ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అనంతరం సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు క్రమం తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వంద శాతం ఉద్యోగులు ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. దీంతో సమాజంలో మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్, సంగారెడ్డి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు జావిద్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఫణి రాజ్, ఎండీ ఇక్బాల్ పాషా, ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు పోతు రాజు శంకర్, రాధా, కార్యాలయ కార్యదర్శి కోటి రఘునాథరావు, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవచార్యులు, ప్రచార కార్యదర్శి నర్సింలు, కార్యవర్గ సభ్యులు లీల, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ మెదక్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పంపరి శివాజీ, ఆరేళ్ల రామాగౌడ్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, శేషాచారి, రాకేశ్, ఏడుపాయల వనదుర్గ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, సూర్య శ్రీనివాస్, ప్రశాంత్, రామాయంపేట యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అనుముల ప్రభాకర్, నిఖిల్ శ్రీనివాస్, చేగుంట యూనిట్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, తూప్రాన్ యూనిట్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జంగం నగేశ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరామ్ కార్యదర్శి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, సలావుద్దీన్, వెంకట్ రెడ్డి, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిమోట్ కంట్రోల్ డ్రోన్ల నిషేధం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 25: నేడు తూప్రాన్‌లో ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభ నేపథ్యంలో ఎగిరే రిమోట్ కంట్రోల్ డ్రోన్లను నిషేధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తూప్రాన్-నర్సాపూర్ మార్గంలో బ్రహ్మణపల్లిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారని, 25 నుంచి 26వ తేదీ వరకు ఆకాశంలో రిమోట్ కంట్రోల్ డ్రోన్లు ఎవరూ ఎగరవేయవద్దని పేర్కొన్నారు.